

క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రీడాకారులతో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని ఏడిద రోడ్డులో ఏర్పాటు చేసిన సిపియల్ టోర్నమెంట్‌ను ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని న్నారు. అనంతరం కొద్దిసేపు క్రికెట్ ఆడి సందడి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, గుమ్మళ్ల మహేష్, జక్కల నరేంద్ర, తదితర్లు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

▸ జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న జిల్లా జెసి ఎస్.నుపూర్ అజయ్, అధికారులు, తదితరులు

ప్రజాశక్తి-అమలాపురం

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి ఏ కారణం చేతనైన లబ్ధి పొందని వారికి మరో అవకాశం ద్వైవార్షిక పద్ధతిలో సంవత్సరానికి రెండు సార్లుకల్పించడం జరుగుతోందన్నారు.

శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఆగస్టు 2023 నుంచిడిసెంబర్ 2023 వరకు ఐదవ విడత ద్వైవార్షిక నిధులను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో వర్చువల్ విధానంలో జమ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఆ దిశగా పథకాల లబ్ధి అర్హులందరికీ చెందిన తర్వాత ఇంకా పొరపాటున ఏ కారణం చేతనైన పథకాలు అందని వారికి మరో అవకాశం కల్పించడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులు ఎంపిక చేసి సామాజిక తనిఖీ నిర్వహించి పారదర్శకంగా వివక్షకు తావు లేకుండా చిట్టచివరి లబ్ధిదారుని వరకు లబ్ధిని చేకూర్చడం జరుగుతోందన్నారు. పేదరిక వర్గాలలో సామాజిక భద్రతతో పాటుగా సురక్షితమైన గౌరవప్రద మైన జీవనాన్ని అందించే ఉద్దేశ్యంతో పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. సమాజంలోని అత్యంత అట్టడుగు వర్గాలను ఆదుకోవడానికి ప్రభుత్వాలు పలుసంక్షేమ పథకాలు పేద వర్గాలలో అన్ని కేటగిరీల వారికి బాసటగా నిలిచి భరోసా నిస్తున్నాయన్నారు. జనం చెంతకే సంక్షేమం, అర్హత ప్రామాణికంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. అర్హులు ఏ ఒక్కరూ మిగిలిపోకూడదని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, అర్హత ఉండీ ఎవరైనా, ఎక్కడైనా మిగిలి పోయిన సందర్భాల్లో మళ్లీ రీ వెరిఫికేషన్ చేసి వారికి కూడా పథకాలను వర్తింప చేసే బై యాన్యువల్ కార్యక్రమం ద్వారా ఏడాదికి రెండు సార్లు నిర్వహిస్తు న్నామన్నారు. ప్రజలకు తోడుగా నిలిచేలా ఈ యొక్క పథకం మంచి సంకేతాన్ని ఇస్తోందన్నారు.

జిల్లా వ్యాప్తంగా జగనన్న అమ్మఒడి పథకానికి సంబంధించి 1,223 మంది లబ్ధిదారులకు రూ.1,68,54,667, ఇబిసి నేస్తం పథకానికి సంబంధించి 102 మందికి రూ.15,30,000, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకం ద్వారా 87 మంది వధువులకు రూ.71,60,000, జగనన్న చేదోడు పథకం ద్వారా 429 మందికి రూ.42,90,00, వైయస్సార్ మత్స్యకార భరోసా పథకం ద్వారా 178 మందికి రూ.17,80,000, వైఎస్ఆర్ కాపు నేస్తం కింద 178 మందికి రూ.26,70,000, వైఎస్ఆర్ నేతన్న నేస్తం కింద 6 మందికి రూ.1,44,000, వైఎస్ఆర్ వాహన మిత్ర కింద 69 మంది లబ్ధిదారులకు రూ.9,95,000 వెరసి జిల్లా వ్యాప్తంగా 2,272 మంది లబ్ధిదారులకు రూ.3,54,23,667 లు మెగా చెక్కు ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు రాజు, డిఎల్‌డిఒ పి.విజయ థామస్, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, హిత కారిణి సమాజం ఛైర్పర్సన్ కాశి బాలముని కుమారి, పురపాలక సంఘ ఛైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్వరగా పంట నమోదు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు



పంట నమోదు పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు

ప్రజాశక్తి-ఆలమూరు

రైతులు అందరూ తమ పండించే పంటలను రైతు భరోసాకేంద్రాల్లో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఓలేటి బోసు బాబు అన్నారు. మండలంలోని పలు రైతు భరోసా కేంద్రాలను ఆయన ఎడిఎ కె.నాగేశ్వరరావు, ఎఒ సోమిరెడ్డి లక్ష్మి లావణ్యతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి ఆ పంటల యొక్క నమోదును తనిఖీ చేశారు. పంట నమోదులో ఉత్పన్నమయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ఆయన మాట్లాడుతూ పంట నమోదుకు రైతు భరోసా కేంద్రం వద్దకు ఆధార్, పొలం పాస్ పుస్తకం, మొబైల్ నెంబరు, ఏ రకం పంట వేస్తున్నారో ఆ వివరాలను స్థానిక ఆర్‌బికె సిబ్బందికి తెలియజేయాలన్నారు. ముందస్తు సమాచారం మేరకు మార్చి 31 నాటికి కాలువలు ద్వారా అందించే సాగునీటిని నిలిపివేయవచ్చునని తెలిపారు. తక్కువ కాలంలో పండే వరి రకాలను ఎంపిక చేసుకొని కోతలు తొందరగా వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం

▸ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సునీల్ రాజు
▸ గంగలకుర్రు బాలుర హాస్టల్ పరిశీలన



గంగలకుర్రు బాలుర హాస్టల్లో ఆర్ఒ ప్లాంట్‌ను విద్యార్థులతో కలిసి పరిశీలిస్తున్న సునీల్‌రాజు

ప్రజాశక్తి-అంబాజీపేట

జగనన్న వసతి దీవెన పథకం ప్రచార ఆర్భాటమే తప్ప హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్క సునీల్ రాజు విమర్శించారు. తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గంగలకుర్రు సంక్షేమ బాలుర హాస్టల్‌ను శుక్రవారం పరిశీలించారు విద్యార్థుల నుంచి ఆయన సమస్యలు తెలుసుకున్నారు. ఆర్ఒ ప్లాంట్ పాడై ఏడాదికావస్తున్న పట్టించుకోకపోవడంతో తాగునీరు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. బాత్రూమ్‌కు తలుపులు లేవని, కిటికీ తలుపులు సరిగ్గా లేక, దుప్పట్లు సరఫరా కాక, చలికి వణుకు పోతున్నామని సరైన పోషకాహారం అందడం లేదని విద్యార్థులు ఆయన విన్నవించారు. మౌలిక సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు ప్రభాకర్, నాగేంద్ర, రాము, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో వేర్వేరు చోట్ల శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం గోపవరంలో శుక్రవారం సర్పంచ్ కుంచే బుల్లియ్య అధ్యక్షతన లో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొంకి ఏడుకొండలు, వైసిపి నాయకులు నల్లా వెంకన్న,కుంచే స్వామి, మాదే సాహెబ్ కుమార్, మధుర వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి, ఆరోగ్య విస్తరణాధికారి విప్పర్తి వరప్రసాద్, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు. **రామచంద్రపురం** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి అంబటి భవాని అన్నారు. శుక్రవారం ద్రాక్షారామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం సామాన్యుల ఆరోగ్య పరిరక్షణ కు పలు కార్య క్రమాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో 221 మందికి వైద్య సేవలు అందించారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ, జెడ్‌పిటిసి సభ్యుడు వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ కీర్తి స్పందన, ఇఒపిఆర్‌డి సలాట్ రాజు, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలిషా తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోసం బస్సు యాత్ర



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అమలాపురం

పరిశ్రమలను, కార్మిక సంఘాలను కలుపుకుని బలోపేతం చేయడం కోసం టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో బస్సు యాత్ర నిర్వహిస్తామని అమలాపురం అసెంబ్లీ టిడిపి ఇంఛార్జి, మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో టిఎన్‌టియుసి బస్సు యాత్ర ప్రారంభ సందర్భంగా రాష్ట్ర ఉపా అధ్యక్షుడు సబ్బతి ఫణేశ్వరరావు ఆధ్వర్యంలో ఆనందరావు ముఖ్య అతిథిగా, జిల్లా అధ్యక్షులు కుసుమ సూర్యా మోహనరావు అధ్యక్షతన శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆనందరావు మాట్లాడుతూ ఎపిలో పెట్టుబడి పెట్టే, ఒప్పందం చేసుకున్న సంస్థలను కూడా ఈ ముఖ్యమంత్రి తరిమేశారు అని విమర్శించారు. కార్యక్రమంలో టిఎన్‌టియుసి అమలాపురం నియోజకవర్గ అధ్యక్షులు వలవల శివరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కరెడ్డి నేతాజీ, రాష్ట్ర టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి వాదా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



దాత దంపతులకు చిత్ర పటం అందజేసున్న సహాయకమిషనర్ మాధవి

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు.


అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు శుక్రవారం దాత విరాళం అందజేశారు. వివరాలు ఇవి.. విజయవాడకు చెందిన తోట సుబ్బారావు శ్రీదేవి దంపతులుపెళ్లి రోజు ప్రతి ఏటా జూన్ 6న అన్నదానం జరిపించేందుకు రూ.10,116 విరాళం గా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాత దంపతులకు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ మరియు సభ్యులు స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు.

పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-మామిడికుదురు

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జిఎస్ఆర్‌కెఆర్.విజయకుమార్ తడ నుంచి చేపట్టిన ఐక్యత విజయపథం పాదయాత్ర శుక్రవారం మామిడికుదురు చేరుకుంది. ఈదరాద, కొమరాడ, మాకనపాలం, మామిడికుదురు, పాశర్లపూడి మీదుగా అమలాపురం చేరుకుంది. పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ కటకంశెట్టి ఆదిత్య, నయినాలబుల్లి కొండ, నయినాల కాశి తదితరులు పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

కార్టూ'నిజం'



మోకాళ్లపై నిల్చుని నిరసన

25వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె



ముమ్మిడివరంలో 25 అంకె ఆకారంలో కూర్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 25వ రోజుకు చేరుకుంది. మోకాళ్లపై కూర్చొని, ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలిపారు.

మండపేట వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా మోకాళ్లపై అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు అంగన్‌వాడీ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. సమస్యలు పరిష్కరించకుండానే సెంటర్లు తెరవాలని ప్రభుత్వం కలెక్టర్ ల ద్వారా ఆదేశాలు జారీ చేస్తుందని సెంటర్లు తెరవకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ప్రభుత్వం చెబుతుందని ఇటువంటి తాటాకు చప్పుళ్లకు అంగన్‌వాడీలు భయపడేదిలేదన్నారు. అంగన్‌వాడీలకు అన్ని ఇచ్చామని ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆమె ఖండించారు. సమస్యలు పరిష్కరించుకుంటే అంగన్వాడీ కేంద్రాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమ్మెను మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనం రూ.26వేలు, గ్రాడ్యుటీ, పిఎఫ్ అందించడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు నాయకులు రాణి, బేబీ, వజ్రం, సూర్యకుమారి, రాణి, కుమారి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** డిమాండ్ల సాధనకై చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగ చేస్తున్న అంగన్ వాడీలు శుక్రవారం ఒంటి కాలి పై నిలుచుని ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వం ఇప్పటికయినా మొండి వైఖరి విడనాడి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. **ముమ్మిడివరం** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్ష కార్యదర్శులు జయ లక్ష్మి, దుర్గా మల్లేశ్వరి ల ఆధ్వర్యంలో జరిగిన సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు పాము బాలయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు,సమాన పనికి సమన వేతనం, గ్రాట్యుటీ అమలు తో పాటు ఉద్యోగ భద్రత వంటి హామీలు సాధించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ రిలే దీక్షలో అంగన్‌వాడీలు 25 రోజులకు చిహ్నంగా 25 అంకె లో కూర్చొని నిరసన తెలిపారు.అలాగే రేపటి నుంచి జరిగే 24 గంటల దీక్షకు అంగన్‌వాడీలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో సెక్టార్ లీడర్ ధనలక్ష్మి, జి.శ్రీదేవి, వి.తలుపులమ్మ, ఎన్. విజయకుమారి, కె.సత్యవతి తదితరులతో పాటు సుమారు 500 మంది అంగన్ వాడీ కార్యకర్తలు మరియు సహాయకులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ వగైరాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్ ను రద్దు చేసి, పని భారాలు తగ్గించాలనీ మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలనీ మెనూ ఛార్జీలు పెంచాలనీ, గ్యాసు సరఫరా చేయాలనీ అద్దెలు చెల్లించాలనీ నాణ్యమైన సరుకులు పక్కా తూనికలతో ప్రతి నెల 5వ తేదీకి ముందే సెంటర్ కి చేర్చాలని చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం నిర్బంధంతో అనిచివేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు జి.దైవ కప, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, సునీత, మరియమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో మోకాళ్లపై నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



మామిడికుదురులో ఒంటి కాలిపై నిల్చుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



అమలాపురంలో ఐసిడిఎస్ సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

'మానవత' వేడుకల విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మానవతా స్వచ్ఛంద సేవా సమితి 49 వ వార్షికోత్సవ వేడుకలను స్థానిక జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల్లో ఈ నెల 7న నిర్వహిస్తున్నామని, ఆ కార్య క్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కళాకారులకు, కళాభిమానులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాయుడు కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ రాయుడు శ్రీరామ చంద్రమూర్తి అధ్యక్షతన ఆయన స్వగృహంలో సమావేశం నిర్వహించారు. ముషిణి రామకృష్ణారావు మాట్లాడుతూ పలువురు ప్రముఖులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో ప్రముఖ యువ నాయకులు కరాటం ప్రవీణ్, బొంతు భాస్కరరావు, వివిధ కళా సంస్థల నాయకులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో సూర్యప్రకాష్‌కే మద్దతు

యానాం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వచ్చే ఎన్నికల్లో రామచంద్రపురం వైసిపి ఇంఛార్జి పిల్లి సూర్యప్రకాష్ కు తన పూర్తి మద్దతు అందజేస్తానని, యానం మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఆయన రామచంద్రపురం లోనీ వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ను, ఆయన తనయుడు సూర్య ప్రకాష్‌ను కలుసుకున్నారు. పార్టీ ఇంఛార్జిగా సూర్యప్రకాష్ నియామకం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. మత్స్యకార సమస్యల పరిష్కారానికి పిల్లి సూర్య ప్రకాష్ ఎన్నుకుంటే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని, ఎన్నికల ప్రచారంలోనూ తాను పాల్గొని సూర్యప్రకాష్ విజయానికి కృషి చేస్తామన్నారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ తనకు చిరకాల మిత్రుడని, నీతి నిజాయితీకి ఆయన మారుపేరని ఇటువంటి వ్యక్తులను రాజకీయాల్లో గెలిపించుకోవడం ఎంతో అవసరమని కృష్ణారావు తెలియజేశారు. మత్స్యకారులు, బిసిలు, ఎస్‌సిలు సూర్య ప్రకాష్ గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యాభారతి స్టడీ మెటీరియల్ అందజేత



అంబాజీపేటలో స్టడీ మెటీరియల్ అందిస్తున్న జెడ్‌పిటిసి సభ్యులు, ఎంఇఒలు

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట, తొండవరం, చిరతపూడి హైస్కూళ్లలో విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. అంబాజీపేట, తొండవరం, చిరతపూడి హైస్కూళ్ల హెచ్‌ఎంలు కె.సాయి రాం, పివి.కేశవాచార్యులు, శేషగిరి రావుల అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ జెడ్‌పి పాఠశాల వారు అందజేసిన విద్యా భారతి స్టడీ మెటీరియల్‌ను జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ స్టడీ మెటీరియల్ వినియోగించుకుని పట్టుదలతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్, సర్పంచ్ లు నాగాబత్తుల శాంతకుమారి, పేరాబత్తుల రామ లింగరాజు, కోట బేబీ రాణి, వైస్ ఎంపిపి ఎన్.నాగరాజు, సొసైటీ ఛైర్‌పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, ఎంపిటిసి సభ్యురాలు వాకపల్లి దొరబాబు, కో ఆప్సన్ సభ్యులు కె.మధుబాబు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రయివేటు వర్కర్లతో చెత్త సేకరణ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

మున్సిపాలిటీకి చెందిన ప్రజారోగ్య సిబ్బంది(కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులు) నిర్వధిక సమ్మెలో పాల్గొంటున్న దష్ట్యా పారిశుధ్య నిర్వహణకు తాత్కాలిక ప్రయివేటు సిబ్బందితో పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపట్టినట్లు ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని వ్యాపారులు, దుకాణ దారులు, వాణిజ్య సంస్థల యాజమాన్యం మరియు గహస్తులు ఏ విధమైన చెత్తను రోడ్ల పైన,మురుగు కాలువలపై వేయరాదని సూచించారు. జనవరి 1 నుంచి ప్రయివేటు వర్కర్లు మీ మీ ప్రాంతాలకు ట్రాక్టర్ల పై వచ్చినపుడు చెత్తను వారికి అందించాలని కోరారు. అత్యవసరమైతే 08856 295266,88974 28 585 , 78428 01328 నంబర్ల ను సంప్రదించాలని కోరారు

'ఉపాధి' సోషల్ ఆడిట్ పై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు

2022 - 23 ఏడాదికి గాను 'ఉపాధిహామీ'కి సంబంధి సోషల్ ఆడిట్ మీద కోఆర్డినేషన్ మీటింగ్ ఎంపిడిఒ కె.జాన్‌లింకన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధి 18 గ్రామ పంచాయతీ లకు గాను 641 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. దీనికి వెజ్ .52911740, మెటీరియల్. 23841182 మొత్తం. 76752922 మీద ఆడిట్ జరుగుతుందని ఎంపిడిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి సత్యనారాయణ, ఎస్ఆరిపి సిహెచ్.నాగ సత్యనారాయణ, ఎన్ఆర్ఇజియస్. సిబ్బంది, డిఆర్పీలు, పంచాయితీ సెక్రటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మాధవపట్నంలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మాధవపట్నం వంతెన సమీపంలో పంట కాలువల మధ్య చెట్టుకు ఒక వ్యక్తి ఉరేసుకొని కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు మాధవపట్నం గ్రామానికి చెందిన దండంగి రాంబాబు (34)గా స్థానికులు గుర్తించారు. రాంబాబుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ముగ్గురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని కలవలపల్లికి చెందిన సారా కేసుల్లో పాత నేరస్తులు జొన్న నాగరాజు, జొన్న శివనాగరాజు, సత్య మణికంఠలను బైండోవర్ చేశామని కొవ్వూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ విటివివి.సత్యనారాయణ తెలిపారు. వారిని శుక్రవారం తహశీల్దార్ కె.రాజ్యలక్ష్మి ఎదుట హాజరుపరిచామన్నారు.

10 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని రేగులగుంటలో మీసాల రామారావు అనే వ్యక్తి 10 మద్యం సీసాలు అక్రమంగా కలిగి ఉండడంతో అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఇబి సిఐ డి.సుధ తెలిపారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది కె.శ్రీకాంత్ పాలుగొన్నారని తెలిపారు. 8 మందిని బైండోవర్ చేశామన్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఇబి ఇంచార్జ్ సిఐ కె.వి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రమాంపల్లి గ్రామంలోని సారా స్థావరాలపై నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్ర కృష్ణ తెలిపారు. ఈ దాడుల సందర్భంగా సారా కేసులకు సంబంధించి తప్పించుకు తిరుగుతున్న గుర్రంపాలెంకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. సారా కేసుల్లో 19 మందిని బైండోవర్ చేసి తహశీల్దారు కోర్టులో హాజరు పరిచామన్నారు.

పిడిఎస్ బియ్యం వాహనాలు సీజ్

ప్రజాశక్తి-పిఠాపురం

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం వాహనాలను సీజ్ చేసినట్లు రాజమహేంద్రవరం విజిలెన్స్ సిఐ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తమకు బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు స్థానిక సౌగంధి అపార్ట్మెంట్స్ సమీపంలో బడా దోస్త్ ప్లస్ వాహనం, ఎండియు వాహనాన్ని తనిఖీ చేశామన్నారు. బడా దోస్త్‌లో 48 మూటలలో 2410 కేజీలు, ఎండియు వాహనంలో 11 బ్యాగ్ లలో 550 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం సీజ్ పిడిఎస్ బియ్యం విలువ రూ.1,18,400, రవాణా వాహనాలు రూ.9,00,000 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ ఐ, సిబ్బంది, ఎం ఎస్ ఒ, విఆర్వో ఉన్నారు.

స్కూల్ బస్సుకు తప్పిన ముప్పు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

సామర్లకోట పట్టణంలో శుక్రవారం విద్యార్థులకు ప్రమాదం తప్పింది. స్థానిక కోలావారి వీధిలో విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాల బస్సు శిథిల కల్వర్టు మీదుగా వెళుతుండగా కల్వర్టు ఒక్కసారిగా కూలి పోవడంతో బస్సు గోతిలో దిగబడింది. బస్సులో ఉన్న విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. విద్యార్థులను మరో బస్సులో పాఠశాలకు తరలించారు. అనంతరం మరో వాహనం సహాయంతో బస్సును బయటకు తీసే చర్యలు చేపట్టారు.



కల్వర్టులో దిగబడిన స్కూలు బస్సు

మహనీయుల బాటలో పయనించాలి

- తెలుగుజాతికి సేవలు అందించిన వారంతా ధన్యులు
- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తెలుగు, తెలుగుజాతి అభివృద్ధికి ఎంతో మంది మహనీయులు కృషి చేశారని, వారి బాటలో అందరూ నడవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న త్రిదిన అంతర్జాతీయ తెలుగు మహాసభలో భాగంగా రాజరాజ నరేంద్ర వేదికపై నిర్వహించిన పూర్ణకుంభ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి ఎందరో మహనీయులు అంకితభావంతో, సేవాభావంతో పనిచేశారన్నారు. అదే విధంగా మనమందరం పనిచేసి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఉద్భోదించారు.

గైట్ కళాశాల ప్రాంగణంలో రాజరాజ నరేంద్ర వేదికపై విశాఖ శారదా పీఠం అధిపతి స్వరూపానందేంద్ర మహాస్వామి జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభను ప్రారంభించారు. రామ్ మాధవ్, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకష్ణ, పద్మవిభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ కెవివి.చైతన్యరాజు అధ్యక్షత ప్రారంభోత్సవ సభ నిర్వహించారు. ఛత్తీస్‌గఢ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ భాష ప్రాముఖ్యను వివరించారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు భాషలోని మాధుర్యాన్ని అందరూ అర్థం చేసుకోవాలన్నారు. తెలుగుభాషపై పట్టు సాధిస్తే ఇతర భాషలపై కూడా పట్టు వస్తుందన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు సినీ రచయిత విజయేంద్రప్రసాద్, కవి అందెశ్రీ, జెఎన్‌టియుకె విసి ప్రసాదరావు, ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, పారిశ్రామిక వేత్త వర్మ, అష్టావధాని బులుసు అపర్ణ తదితరులు మాట్లాడారు.

తెలుగు వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

మహోన్నత చరిత్ర గల తెలుగువారి వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మహాసభలో ఆయన మాట్లాడారు. తెలుగు భాష, జాతి అనేక సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో విద్యార్థులకు తెలుగుజాతి ప్రతిభను, చైతన్యాన్ని పరిచయం చేయడం అభినందనీయమన్నారు. ఏదేమైనా ప్రాథమిక విద్యాబోధన తెలుగులోనే సాగాలన్నారు. రాజమహేంద్రవరంలో సాంస్కృతిక వారసత్వం పుణికిపుచ్చుకున్న వారు ఎంతోమంది ఉన్నారని, అందుకే ఇది సాంస్కృతిక రాజధాని అయ్యిందన్నారు. సినీ రచయిత తనికెళ్ల భరణి మాట్లాడుతూ ఇంతమంది గొప్ప తెలుగువారి వారసులను ఒకే వేదికపైకి రప్పించి పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు.

ఘనంగా పూర్ణకుంభ పురస్కారాల ప్రదానం

అనంతరం తెలుగుజాతికి సేవలందించిన వివిధ రంగాల ప్రముఖుల వారసులు అలాగే వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులకు పూర్ణ కుంభ పురస్కారాలతో జస్టిస్ కష్ణమోహన్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎపి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతమ్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. తరిగొండ వెంగమాంబ, కవి మొల్ల, తిక్కన సోమయాజులు, డొక్కా సీతమ్మ, పరవస్తు చిన్నయ సూరి, గుర్రం జాషువా, మధునాపంతుల్ల సత్యనారాయణ శాస్త్రి, పెద్దింటి దీక్షిత్ దాసు, ఘంటసాల వెంకటేశ్వర రావు, మండలి వెంకట కష్ణారావు, సాలూరి రాజేశ్వరరావు, పిబి.శ్రీనివాస్, జంధ్యాల, జమునా రాయలు, బాపు, తదితరుల వారసులు పురస్కారాలు స్వీకరించారు. అలాగే విశ్వనాథ గోపాలకృష్ణ, దాట్ల బుచ్చి వెంకట పతిరాజు, జిత్ మోహన్ మిత్రా ఎర్రాప్రగడ రామకష్ణ, కూచిబొట్ల ఆనంద్, రసరాజు, బాదం బాలకష్ణ, వంశీ రామరాజు, చెరుకువాడ రంగసాయి, తనికెళ్ల భరణి, గౌతమీ గ్రంథాలయం, నన్నయ భట్టారక పీఠం, చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ ప్రతినిధులు పురస్కారాలు అందుకున్నారు.

రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, కె.శశివర్మ, మంతెన కేశవరాజు, సత్యనారాయణ రాజు మాస్టారు, తెలుగు మహాసభల సమన్వయ కర్త సునంద రమేష్, సలహా మండలి సభ్యులు టీవీఎస్ సాయిబాబా , ఆంధ్రసారస్వత పరిషత్ ముఖ్య సలహా దారులు కె. రామ్‌ప్రసాద్ , శతావధాని కడిమెళ్ళ వరప్రసాద్, ధవేజీ, కోట్ల కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

అవధానం తెలుగువారికే సొంతం

తెలుగు వారికి మాత్రమే సొంతమైన ప్రక్రియ అవధాన ప్రక్రియ అని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. నన్నయ వేదికపై అవధాన సాహిత్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవధానం బ్రహ్మవిద్య కాదు. శబ్దబ్రహ్మ విద్య అని అన్నారు. తిరుపతి వేంకటకవులు ఊరేగించి తిప్పిన మహావిద్య అవధానం అని ఆయన గుర్తుచేశారు. కడిమెళ్ల వరప్రసాద్ అధ్యక్షత వహించగా, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ డైరెక్టర్ యేలేటి రవిబాబు గౌరవఅతిథిగా పాల్గొన్నారు. పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, కోట వెంకట లక్ష్మీనరసింహం, తాతా సందీప్, డా ధూళిపాళ మహాదేవమణి వక్తలుగా పాల్గొన్నారు. సినీ రచయిత విజయేంద్రప్రసాద్, పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీ రచయిత సిరాశ్రీ, ఇతర అవధానులు, పండితులు హాజరయ్యారు. పద్య కవిత, గద్య కవిత సదస్సులు కూడా జరిగాయి.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల డిమాండ్

11వ రోజుకు మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-యంత్రాంగం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమ్మె చేపట్టారు. శుక్రవారం 11వ రోజు కొనసాగింది. **ముమ్మిడివరం** మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంతో పాటు కనీస వేతనం అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ అద్వర్యం లో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు సిఐటియు, ఎఐ టియుసి లు మద్దతు తెలిపాయి. ఎఐటియుసి నాయకుడు విజయ కుమార్ మాట్లాడుతూ తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ఎస్.అరుణ్ కుమార్ నక్కా అరుణ్, ఎం.శ్రీనివాసరావు కాశి జార్జి, నిమ్మకాయల వెంకటేష్, బొజ్జమ్మ, రమణమ్మ, మహాలక్ష్మి, మాణిక్యం, మంగా, కార్మికులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ మునిసిపల్ కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి నాటికి 11వ రోజుకు చేరుకుంది. సందర్భంగా కార్మికులు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ నిత్యం పట్టణ ప్రజల ఆరోగ్య కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పట్టణ పరిశుభ్రత కోసం పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయడం సరికాదన్నారు. గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు ప్రభుత్వం పెంచాలన్నారు. కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు లోవరాజు, విజయ్, సవరపు సరోజినీ, బంగారు అన్నవరం, మల్లవరపు సువార్త, మడికి హేమలత, సిహెచ్ వెంకటలక్ష్మి, భాను, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మున్సిపల్ కార్మికులు పర్మనెంట్ చేయాలంటూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం ఎనిమిదవ రోజు చేరుకుంది. టిడిపి నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం మున్సిపల్ కార్మికుల శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలియచేసి మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు అడిగే న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమ్మెలో పిల్లి వెంకటరావు, చేగొండి సుబ్బారావు, గుత్తుల తాతారావు, మేడిశెట్టి నాగబాబు, గోరిపర్తి భీమశంకర్, ముత్యాల నాగరాజు, గూడుపు చిన్న అప్పారావు , మందపల్లి వినోద్ మరియు కార్మికులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో గ్యాస్‌బండ్‌తో మున్సిపల్ కార్మికుల నిరసన



మండపేటలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు



రామచంద్రపురంలో నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

'రాయవరంలో బాబుష్యూరిటీ

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని రాయవరం గ్రామంలో 2వ రోజు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ'కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుగా పెట్టుకుని అక్రమాలు, అరాచకాలు చేయటం తప్ప చేసిందేమి లేదని విమర్శించారు. పారిశ్రామికరంగా ఎటువంటి అభివృద్ధి లేదని విమర్శించారు. ఓటుతో ప్రజలు జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గనిపోతురాజు ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-మండపేట

గని పోతురాజు ఆలయ జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేశవరం గని పోతురాజు తీర్థ మహోత్సవంలో భాగంగా శుక్రవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ కమిటీ చైర్మన్ కూసు నరసింహ మూర్తి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారులు కొబ్బరి చెక్కల పాటలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు అల్లంపల్లి కిశోర్, ఏడిద ఇఒ శోభారాణి, కేశవరం ఇఒ ఆనందేవుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాజోలు తహశీల్దార్ మురళీ ముక్తేశ్వరరావు తదితరులు

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజోలు

ప్రజాశక్తి దినపత్రిక 2024 క్యాలెండర్‌ను శుక్రవారం రాజోలు తహసీల్దారు బి.మురళీ ముక్తేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ప్రజాశక్తి దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకను వినిపిస్తోందని అన్నారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, విఆర్ఒలు కెఎన్‌వి.సత్యనారాయణ తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, గెడ్డం లోకేష్, కుసుమ రాజేష్, కలిగితి రాజు, బి.కిరణ్ బాబు పలువురు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సమాజంలో అణగారిన వర్గాల ప్రజల సమస్యలపై గళం విప్పడమే, కాకుండా వాటికి పరిష్కార మార్గం చూపే పత్రిక ప్రజాశక్తి అని ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ప్రజాశక్తి 2024 నూతన క్యాలెండర్‌ను మేజిస్ట్రేట్ రహంతుల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన ప్రజల సమస్యలపై నిరంతరం గళం విప్పడమే కాకుండా పరిష్కార మార్గాలను చూపడంలో ప్రజాశక్తి ముందు వరసలో ఉంటుందన్నారు.

ప్రభుత్వ సాయం రూ.10వేలు అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం లోని గుడిగాళ్ల గ్రామ శివారు రాళ్లగుంట లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చొల్లంగి శేషారత్నం ఇల్లు పూర్తి గా ధ్వంసం అయ్యింది. రెవెన్యూ శాఖ రూ.10వేలు మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని వైసిపి నియోజకవర్గం ఇంచార్జి పిల్లి సూర్య ప్రకాష్ చేతుల మీదుగాశుక్రవారం అందజేశారు కార్యక్రమంలో టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు పోలినాటి వర ప్రసాద్, విఆర్ఓ రమేష్ , వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్‌ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నంగవరం పంచాయతీ జిన్నూరివారి పాలెంలో జెజెఎం నిధులు రూ.23 లక్షలతో నిర్మించనున్న వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్, డాక్టర్ వైఎస్ఆర్ హార్టీకల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి మండల ఛైర్మన్ మానే శ్రీను శంకుస్థాపన చేశారు. వైసిపి నాయకులు దొమ్మేటి కిషోర్, జిన్నూరి దుర్గారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివ పాల్గొన్నారు.

రాయల్ కాపునాడు అధ్యక్షునిగా కిషోర్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయల్ కాపునాడు అధ్యక్షునిగా చీకట్లపాలెంకు చెందిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు నుంచి కిషోర్ కు నియామక పత్రాలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్య, ఉద్యోగ, వ్యాపార, క్రీడా సాంస్కతిక సామాజిక రాజకీయ రంగాల్లో కాపు, తెలగా, బలిజ, ఒంటరి కులాలు అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమైక్య కాపు నినాదంతో కాపులకు అందవలసిన ఫలాలను అందించేందుకు తన శక్తివంచన లేకుండాపనిచేస్తానన్నారు.



గొల్లవిల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

'ఇవిఎం'లపై అవగాహన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రానునున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా శుక్రవారం గొల్లవిల్లి లో ఓటర్లకు ఇవిఎంల పనితీరుపై అవగాహన కల్పించారు.సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన విఆర్ఒ చంద్రశేఖర్ ఇవిఎం లు ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని, పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆనంద్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

శాస్త్రీయ దృక్పథం ప్రచారంలో జెవివి కృషి

ప్రజాశక్తి - యానాం

శాస్త్రీయ దక్పథం ప్రచారంలో జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ అన్నారు. శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ బాలుర పాఠశాల్లో యానాం కమిటీ అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యానాం కమిటీ ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ సంబరాలు, శాస్త్రీయ ఆలోచన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అనంతరం జెవివి ప్రచురించిన భారతీయ శాస్త్రవేత్తల 2024 సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరించారు. జె.సత్యనారాయణ, కె.వి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను ఆర్ఎఒ ఛాంబర్‌లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఆర్ఎఒ మునిస్వామి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పార్లమెంట్ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సవరించారన్నారు. ప్రజల కోసం ఎన్నికల ఆఫీసుల్లో ఈ నెల 5 నుంచి 13 వరకు ప్రదర్శిస్తామని తెలిపారు.



ఎస్.యానాం రవ్వ ప్లాంట్ రహదారిపై ఆందోళన

'వేదాంత ఆయిల్ కంపెనీ' నిర్లక్ష్యంపై ఆందోళన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానాంలో ఉన్న వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ అభివృద్ధిని విస్మరించి గ్రామ ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ శుక్రవారం నిరుద్యోగ యువత, గ్రామస్తులు మరోసారి ఆందోళన చేపట్టారు.ప్లాంటు గేటు వద్దకు వెళ్లే ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. కార్మికులను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారుగత ఏడాది డిసెంబర్ 11న ఆందోళన చేపట్టగా పరిష్కరిస్తామని ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు హామీ ఇచ్చినప్పటికీ పరిష్కరించకపోవడంతో మరోమారు నిరుద్యోగ యువత, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదన్నారు.తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, ఆర్ఐ, ఎంవి రమణ, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు ఆందోళనకారులకు నచ్చజెప్పి చర్చలు జరిపి ఆందోళన విరమించాలని చెప్పినప్పటికీ రాత్రి అయినా ఆందోళన కొనసాగించారు. ఆందోళనలో గ్రామానికి చెందిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, ఎంపిటిసి సభ్యులు పెట్టా అప్పారావు, గ్రామ పెద్దలు పలచోళ్ళ పద్మనాభం, పెట్టా మురళీకృష్ణ, అయితాబత్తులఅజయ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండలంలోని అంగర వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం ఎం ఎల్ సి తోట త్రిమూర్తులు వైఎస్ఆర్ నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎఎల్‌సి తోట పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సిఎం జగన్ సామాజిక పెన్షన్లను రూ.3 వేలు కు పెంచి ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడుపుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఆర్‌బికె సలహా కమిటీ చైర్మన్ పుట్టా కష్ణబాబు, పడమర కండ్రిక గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి, వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

ఉచిత బియ్యం పంపిణీ తనిఖీ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

పట్టణంలో పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం రేషన్ షాపులను, ఎండియు వాహనాలను తనిఖీ చేశారు. మండల సివిల్ సప్లయ్ అధికారి కీర్తి ఆధ్వర్యంలో స్థానిక మఠం సెంటర్, వీర్రాఘవపురంలో రేషన్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న బియ్యం నిల్వలు, వాటికి సభందించి రికార్డులను అధికారులు పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న పోర్టిఫైడ్ బియ్యం నాణ్యత, వాటి వినియోగంపై డీలర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు వార్డుల్లో బియ్యం అందిస్తున్న ఎండియు వాహనం వద్దకు చేరుకుని ప్రజలను అందిస్తున్న బియ్యం, ఇతర సరుకులను పరిశీలించారు. వాహనం ద్వారా ఏయే సరుకులు అందిస్తున్నారో విచారించారు. సరుకుల నాణ్యతను అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.